GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 254 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 13-03-2025 | పేజీలు : 3

# దేశానికి దిక్సూచిగా తెలంగాణ

- కలిసి ముందుకు
- యువ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**టి మీడియా,మార్చి 12,హైద్రాబాద్ బ్యూరో:** అన్ని రంగాల్లో సమృద్ధిని సాధిస్తూ, పురోగతిలో దేశానికి దిక్సూచిగా తెలంగాణను నిలబెట్టే నిర్మాణానికి అందరం సంఘటితంగా, విశ్వాసంతో, నిబద్ధతతో కలిసి ముందుకు సాగుదామని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. అవకాశాలకు నెలవుగా, అభివృద్ధి మార్గంలో సాధికారత కలిగిన రాష్ట్రంగా ఉన్న తెలంగాణ భవిష్యత్తు మరింత ఉజ్వలమైంది. ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పరిపుష్టి, సాంకేతిక విజ్ఞానంలో ఆధునికత, సామాజిక న్యాయం వంటి అంశాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవబోతోందని గవర్నర్ ఉద్ఘాటించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన వినూత్నమైన కార్యక్రమాలతో పాటు ఉజ్వలమైన భవిష్యత్తుకు తెలంగాణ అభివృద్ధికి రూపుదిద్దుకున్న ప్రణాళికలను గవర్నర్ తన ప్రసంగంలో ఆవిష్కరించారు. యువ నాయకుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పాలసీ, ప్రతి కార్యక్రమం, ప్రతి సంస్కరణ అవకాశాలు కల్పించడానికి, ప్రజల సాధికారత కోసం, సమ్మిళిత వృద్ధి కోసమని స్పష్టమైన విజన్‌తో నిర్దేశించబడిందని గవర్నర్ గారు వివరించారు. బడ్జెట్ కేవలం అంకెల కూర్పు కాదని, భవిష్యత్తు కోసం ప్రభుత్వ ప్రాధాన్యతలు, విజన్‌కు ప్రతిబింబమని పేర్కొన్నారు. గవర్నర్ గారు తన ప్రసంగంలో.నా తెలంగాణ ఒక అసాధారణ పరివర్తనకు చేరువలో ఉంది. ప్రభుత్వం ప్రతి పౌరుని ఆకాంక్షలను నెరవేర్చి దేశానికి ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు వెళుతున్నాం. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలకు అనుగుణంగా అపరిమితమైన అవకాశాలతో తెలంగాణ తన ప్రయాణాన్ని వేగవంతం చేస్తూ అభివృద్ధికి ఒక దిక్సూచిలా, ఒక మోడల్ రాష్ట్రంగా ఉండాలని భావిస్తోంది. జయ జయహే తెలంగాణ %-% జననీ జయ కేతనం.. తెలంగాణ గేయం రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాటాలు, త్యాగాలను గౌరవించడమే కాకుండా భవిష్యత్తు కోసం ఆశను, స్ఫూర్తిని నింపుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడం ద్వారా ప్రభుత్వం సాహసోపేతమైన మార్పు దిశగా ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. సామాజిక న్యాయాన్ని అందించే దిశగా ఇటీవల నిర్వహించిన సర్వే ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించడానికి ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫారసుల ఆధారం ఎస్సీ ఉప వర్గీకరణపై బిల్లును ప్రవేశపెట్టనుంది. గ్రామీణ పాలనను బలోపేతం చేయడం, భూ సంబంధిత సేవలను సరళతరం చేయడం, భూ సమస్యలను సకాలంలో పరిష్కరించడం వంటి భూ పరిపాలనను క్రమబద్ధీకరించి, పౌరులందరికీ భూ భద్రత కల్పించడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఇంధన రంగంలో భద్రత, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ స్థిరమైన ఇంధనంలో అగ్రగామిగా ఉండేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2025 ద్వారా రోడ్ మ్యాప్‌ను ప్రకటించాం.రైతులు రాష్ట్రానికి ప్రాణం లాంటివారు. వ్యవసాయ రంగాన్ని పటిష్టపరచడానికి, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండేలా ఒక ప్రత్యేక సంస్థగా ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 260 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రికార్డుతో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ ఆవిర్భవించింది. రాష్ట్రంలో రూ. 20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది



రైతులకు 2 లక్షల చొప్పున పంట రుణమాఫీని అమలు చేసింది. రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచాం.రాష్ట్ర ప్రయోజనాలను కాపడటానికి కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయబద్ధమైన వాటా కోసం ట్రిబ్యునల్ %××% ముందు బలంగా వాదనను వినిపించింది.మహిళల సాధికారత, రక్షణ సమాన అవకాశాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహాలక్ష్మి పథకం ద్వారా 149.63 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం, తద్వారా మహిళలకు 500.95 కోట్లు ఆదా చేసింది. ఇందిరా మహిళా శక్తి మిషన్ ద్వారా ఒక లక్ష కోట్ల ఆర్థిక సహాయంతో లక్ష మంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తోంది. గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. 43 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తూ రూ. 500 లకు ఎల్పీజీ సిలిండర్ అందిస్తోంది.

యువజన సాధికారత కల్పించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రపంచంతో పోటీ పడే నైపుణ్యాలు గల ప్రతిభావంతులను అందించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను అందించే కార్యక్రమం చేపట్టాం. గత సంవత్సర కాలంలో 55 వేల మందికి పైగా యువతీ యువకులను ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీ చేశాం. క్రీడల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు బిల్లును ఆమోదించాం. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మెటిక్ చార్జీలను పెంచాం.

మెట్రో రైలు నెట్ వర్క్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు వంటి ప్రాజెక్టులతో దేశంలోనే నెట్ జీరో సిటీగా ఆవిర్భవించాలన్న ఆకాంక్షతో ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దడానికి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తోంది. 7 మండలాలు, 56 గ్రామాలతో 765 చ.కి.మీ విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్ సిటీ దేశంలో పట్టణాభివృద్ధిలో ఒక నమూనా నిలువబోతోంది" అని గవర్నర్ గారు వివరించారు.

మహిళా స్వయం సహాయక సంఘాలు, ఆరోగ్యశ్రీ పథకం కింద కుటుంబానికి 10 లక్షలకు పెంపు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు గృహ నిర్మాణం, విద్య, ఉపాధికి తీసుకున్న చర్యలు, రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా పారిశ్రామిక వృద్ధి సాధన, పెట్టుబడులను ఆకర్షించడం, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఐటీ హబ్‌ల విస్తరణ, ఏఐ, డేటా సెంటర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ తన హోదాను సుస్థిరం చేసుకుంటున్న విధానాలు.. వంటి అనేక అంశాల్లో తెలంగాణ లక్ష్యాలను గవర్నర్ గారు తన ప్రసంగంలో ప్రస్తావించారు.

## ప్రభుత్వం కంటే...
# ప్రైవేట్ పాఠశాలలు గొప్పవా.?

**కొత్త జూనియర్ లెక్చరర్లకు అభినందనలు**

- తెలంగాణ సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర
- సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, మార్చి 12, హైదరాబాద్ బ్యూరో :** నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిందని, రాష్ట్ర సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపిక అయిన 1,532 మందికి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల



ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను చెప్పినట్లు రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా? : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50,000కు పైగా నియామకాలు చేపట్టామని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లు విప్పుతూ సమస్యలు పరిష్కరించామని సీఎం అన్నారు. గతంలో సంతలో సరుకులా ప్రశ్నపత్రాలు అమ్మారని ఆరోపించారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని పెద్దలు చెప్పారని, 30,000 ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 11,000 ప్రైవేటు పాఠశాలల్లో 36.7లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా? ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ.25వేల వరకు ఖర్చు అవుతుంటే, ప్రభుత్వ బడుల్లో రూ.లక్ష వరకు ఖర్చు అవుతోందని అన్నారు.గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్కూళ్లకు భవనాలు లేవని, 58 యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.11 వేల కోట్లు కేటాయించామని అన్నారు. వంద అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ఏర్పాటు చేస్తాం హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలని తెలిపారు. గతంలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. విద్యాశాఖను ప్రక్షాళన చేసి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని, విద్యకు ప్రాధాన్యం ఇచ్చి విద్యాశాఖకు రూ.21,650 కోట్లు కేటాయించామని ఆయన వివరించారు.

# ప్రభుత్వం అబద్ధాలు చెప్పించింది

**గవర్నర్ ప్రసంగంపై అసహనం వ్యక్తం చేసిన కేటీఆర్**

- కమీషన్లు, ట్యాక్స్‌లు కట్టుకోలేక నిర్మాణ రంగం కుదేలు



**టి మీడియా, మార్చి 12, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ నోటి వెంట అబద్ధాలు చెప్పించినందుకు తాము బాధపడుతున్నామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. గవర్నర్ స్థాయిని దిగజార్చి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని చాటుకుందని ఇది గవర్నర్‌కు అవమానమని మండిపడ్డారు. ఈ విషయాన్ని గవర్నర్ కూడా గుర్తించాలని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని గవర్నర్ మందలిస్తారేమోనని అనుకున్నామని తెలిపారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ మాట్లాడారు.చావు డప్పు కొట్టాల్సిన చోట డీజే తరహాలో డప్పు కొట్టారని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు స్వాంతన చేకూర్చే ప్రకటనఉంటుందనుకున్నామని, లక్షల ఎకరాల్లో పంట ఎండుతుంటే కనీసం పట్టించుకునే మంత్రే లేరని ధ్వజమెత్తారు. ప్రభుత్వం రూ.1.60 లక్షల కోట్లు అప్పు చేసి కూడా కొత్త పథకం అమలు చేయలేదని దుయ్యబట్టారు. దావోస్‌లో రూ.1.79 లక్షల కోట్ల పెట్టుబడులు అన్నారు. దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.గాంధీభవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉంది. గవర్నర్ నోటి వెంట ప్రభుత్వం అబద్ధాలు చెప్పించింది. గవర్నర్ స్థాయిని దిగజార్చి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని చాటుకొంది. రైతులకు ఊరటనిచ్చే ప్రకటన ఉంటుందని ఆశించాం. ఎండుతున్న ప్రతి ఎకరానికి సీఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత. 20 శాతం కమీషన్ అడుగుతున్నారని కాంట్రాక్టర్లు ధర్నా చేస్తున్నారు. డిప్యూటీ సీఎం ఆఫీసు ముందే ధర్నా చేసే పరిస్థితి దేశంలో ఎక్కడా లేదు. లక్షల ఎకరాల్లో పంట ఎండుతుంటే కనీసం పట్టించుకొనే మంత్రి లేరు. కమీషన్లు, ట్యాక్స్‌లు తట్టుకోలేక నిర్మాణ రంగం కుదేలైంది. గవర్నర్ ప్రసంగంలో ప్రతి పదం అబద్ధం.. ప్రతి మాట అసత్యం. కులగణన పేరుతో బీసీల సంఖ్యను తగ్గించారు." – కేటీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడుకులగణనలో బీసీల సంఖ్యను తగ్గించారు : కమీషన్లు, ట్యాక్స్‌ల దాటికి తట్టుకోలేక నిర్మాణ రంగం కుదేలైందని కేటీఆర్ అన్నారు. కులగణన పేరుతో బీసీల సంఖ్యను తగ్గించారని, ఒక్క బీసీ బిడ్డ అయినా ప్రభుత్వ లెక్కలతో ఏకీభవిస్తున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను సచివాలయం వద్ద పెట్టి గొప్పగా చెప్పారని ధ్వజమెత్తారు. మూడేళ్ల తర్వాత వాటిని భద్రంగా ప్యాక్ చేసి పంపుతామని తెలిపారు. గవర్నర్ ప్రసంగంలో ప్రతి పదం అబద్ధం, ప్రతి మాట అసత్యం అని అసహనం చెందారు.

# 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**-బీఏసీలో కీలక నిర్ణయాలు**



**టి మీడియా, మార్చి 12, హైదరాబాద్ బ్యూరో :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ నెల 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. బుధవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. అనంతరం శాసనసభ వాయిదాపడింది. ఆ తర్వాత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సీపీఐ నుంచి కూనమనేని సాంబశివరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్‌ని ప్రవేశపెట్టేందుకు తీర్మానించారు. గురువారం (13న) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనున్నది. 14న హోలీ పండుగ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ఉంటుంది. 15 గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉంటుంది.. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉంటాయి. 16న ఆదివారం సెలవు ఉంటుంది. 17, 18 ప్రభుత్వ బిజినెస్ ఉంటుందని.. రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 19న అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతారు. 20న సెలవు, 21న బడ్జెట్‌పై సాధారణ చర్చ ఉంటుంది. 22, 24, 25, 26 పద్దులపై, 27 ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరుగనున్నది.

3లో..
14న పిఠాపురంలో జనసేన సభ

3లో..
సీఎంపై అనుచిత వ్యాఖ్యలు ఇద్దరు మహిళ జర్నలిస్టుల అరెస్ట్



## ఎగ్జామ్ సెంటర్‌లో
# ఊడిపడ్డ ఫ్యాన్

- తృటిలో తప్పిన ప్రాణాపాయం

**టి మీడియా, మార్చి 12, కరీంనగర్ :** పరీక్షల్లో మంచి మార్కులు రావాలంటే ఏడాదంతా చదివింది గుర్తుపెట్టుకుని రాయాలి. ఎంతో భయపడుతూ వెళ్లింది ఆ విద్యార్థిని. ఎక్సామ్ పేపర్ ఎలా వస్తుందో అన్న ఆలోచనతో పరీక్ష హాల్‌లోకి వెళ్లింది. ఇన్విజిలేటర్ అందరితో పాటు ప్రశ్నాపత్రం ఇవ్వడంతో సమాధానాలు రాయడం మొదలు పెట్టింది. అంతలోనే ఓ శబ్దం. ఏం జరిగిందో తెలుసుకునేలోపే ముఖంపై నుంచి రక్తం మెల్లగా కారుతుంది. తీరా చూస్తే తిరుగుతున్న ఫ్యాన్ ఆ విద్యార్థినిపై పడింది.కరీంనగర్? పట్టణంలోని సహస్ర జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతున్నాయి. ఉన్నట్టుండి ఓ గదిలో తిరుగుతున్న ఫ్యాన్ పరీక్ష రాస్తున్న శివాన్విత అనే విద్యార్థిని మీద పడింది. దీంతో ఆమెకు స్వల్ప గాయాలు అయ్యాయి. తక్షణమే స్పందించిన అధికారులు పరీక్ష కేంద్రంలో ఉన్న వైద్య సిబ్బందితో చికిత్స చేయించి పరీక్షను పూర్తి చేయించారు.పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సీపీ : ఘటన గురించి తెలుసుకున్న కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కళాశాలలో ఏర్పాట్లను నిరసిస్తూ ఏబీవీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. నిరసన చేపట్టిన ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక స్టేషన్?కు తరలించారు.

**తప్పని తిప్పలు :** ఇంటర్ విద్యార్థులకు పరీక్షల సమయం ఎంతో విలువైనది. దీనిని చాలా ముఖ్యమైనదిగా పరిగణించాలి. పరీక్ష రాసేటప్పుడు చదివిన సిలబస్ గుర్తుంచుకుని నిర్ణీత కాలంలో బుక్‌లెట్‌లో రాయాలి. అసలే ఎండాకాలం అరకొర సదుపాయాలు ఉన్న పరీక్ష కేంద్రంలో పడినా కూడా పరీక్ష మీదనే దృష్టి అంతా పెడదామనుకుంటే మొన్న ఇంగ్లీష్ ప్రశ్నాపత్రంలో తప్పులు. ఇలా ఎన్నో సమస్యలు విద్యార్థులను వెంటాడుతున్నాయి. టైమ్ ప్రకారం పరీక్షను పూర్తి చేద్దామనుకుంటే వాచ్?లను అనుమతించరు. ఇన్విజిలేటర్లు అరగంటకోసారి టైమ్? చెబితే చెబుతారు లేకుంటు లేదు. ఇక మంచినీరు, టాయిలెట్ సౌకర్యాల గురించి అడగొద్దు. అన్నిచోట్ల ఈ సమస్య లేకపోయినా అత్యధిక కేంద్రాల్లో ఈ సమస్య కనిపిస్తోంది. ఈనెల 6న తొలి పరీక్ష రోజు తాండూరు కేంద్రం తరగతి గదిలో ఏకంగా పాము కనిపించింది.

**తల్లిదండ్రుల ఆవేదన**

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఒక వైపు తమ పిల్లలు జీవిత లక్ష్యాలను ఎలా చేరుకుంటారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వసతులు కల్పించడం ప్రాధాన్యమైన అంశమని నిపుణులు సూచిస్తున్నారు.

## కేసీఆర్ తో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భేటి



**టి మీడియా, మార్చి 12, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ లాబీలో నేడు ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఫిరాయింపు నేత, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలుసుకున్నారు. తన తమ్ముడి కుమారుడి పెళ్లికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అయితే ఫిరాయింపు నేతల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పాలంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు ఇటీవల నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫిరాయింపుదారులపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని ఎదురుచూస్తున్న తరుణంలో కేసీఆర్‌ను మహిపాల్ రెడ్డి కలవడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ ఆ తర్వాత జరిగిన పరిణామాలతో కొంతకాలానికే ఆయన యూటర్న్ తీసుకున్నారు. కాంగ్రెస్‌లో అనధికారికంగా కొనసాగుతున్నప్పటికీ పలు సందర్భాల్లో బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అంతెందుకు పటాన్‌చెరులోని తన క్యాంపు కార్యాలయంలో కూడా కేసీఆర్ ఫొటోనే పెట్టుకున్నారు. దీనిపై కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించినప్పటికీ.. బరాబర్ కేసీఆర్ ఫొటో ఉంచుకుంటానని స్పష్టం చేశారు. పదేండ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో సహకరించారని గుర్తుచేశారు. క్యాంపు కార్యాలయం తన నివాసమని, ఇక్కడ కేసీఆర్ ఫొటో పెట్టుకోవడంలో తప్పేమిటని ప్రశ్నించారు.

## పెండింగ్ బిల్లులు విడుదలకై ఉద్యమిస్తాం




**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :** మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులకై అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీసులు సర్పంచ్లను ముందస్తుగా అరెస్టు చేసి శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. శ్రీ రంగాపురం మండలం నాగరాల మాజీ సర్పంచ్ నిర్మల రాధాకృష్ణ, నాగసానిపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, తాటిపాముల మాజీ సర్పంచ సత్య నారాయణ యాదవ్ లను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదు మా పెండింగ్ బిల్లులు విడుదల చేసే వరకు ఉద్యమిస్తూనే ఉంటాం అన్నారు.

## పక్షవాతంతో బాధపడుతున్న వారికి పరామర్శ



**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డుకు చెందిన గొర్ల పత్రి మన్యం కి 20 రోజుల క్రితం పక్షవాతం రావడం జరిగింది. కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొంది వనపర్తికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వార్డుకు చెందిన అన్నపూర్ణ , రవి శ్రీ, మహేష్ , ఈరపోగు అంజి , చిన్న అందరూ కలిసి మన్యం ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది వారు త్వరగా కోలుకోవాలని వారికి అండగా ఉంటామని మనోధైర్యం ఇవ్వడం జరిగింది. అదే విధంగా గంధం ఉషనయ్యకి గతంలో రెండు సార్లు పక్షవాతం రావడం వల్ల ఇంటికే పరిమితం కావడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగా లేనందున విషయం తెలుసుకున్న ద్యారపోగు వెంకటేష్ గంధం నాగరాజు , రవి శ్రీ , మహేష్ అంజి, గాలెమ్మ అందరూ కలిసి గంధం ఉషనయ్య ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది.

## పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి



**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో తిరుపతి రెడ్డి కూతురు వివాహం వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెబ్బేరు మండలం కేంద్రంలో వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉదయ్ కుమార్ వెన్నెల వివాహానికి హాజరైన, మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా గొర్ల కాపర్ల అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, నదిమల అశోక్ , మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, చిట్యాల రాము , పెబ్బేర్ టౌన్ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథ్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి , మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి,వడ్డే శ్రీనివాసులు,యాదవ్ స్వామి , కె.బాలస్వామి , ఎల్లయ్య, పాతపల్లి గోవింద్ వేణు, అఖిల్ , సురేష్,శేఖర్‌ఆచారి, తోట శీను, శివ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.



## యువకులు బాధ్యతాయుతంగా ఎదగాలి

### -జిల్లాఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :** రానున్న కాలమంతా యువకులదేనని యువకులు సంస్కారవంతంగా, బాధ్యతాయుతంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి యువ ఉత్సవ్-2025" కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ భవితవ్యం యువత చేతుల్లో ఉందని యువకులు తమకు ఆసక్తి గల రంగాన్ని ఎంచుకొని అందులో గొప్పగా రాణించాలని సూచించారు. ఎక్కడా లేని యువశక్తి మనదేశంలో ఉందని వారు సరైన మార్గం ఎంచుకుంటే ప్రపంచంలో మనకు తిరుగులేదని ఆయన పేర్కొన్నారు. అంతేగాక తల్లిదండ్రులను,గురువులను,సాటివారిని గౌరవించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే విదంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సైన్స్-మేళాను ఎస్పీ గారు నిశితంగా పరిశీలించారు. చక్కటి ఎగ్జిబిట్స్ ను తయారు చేసిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం యువ ఉత్సవ్‌లో భాగంగా 15-29 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులకు నిర్వహించిన కవిత్వం,చిత్రలేఖనం, సైన్స్-మేళా ఉప న్యాసం వంటి వివిధ రకాల పోటీలలో పాల్గొని ప్రతిభా కనబరిచిన వారికి ఎస్పీ ప్రశంసా పత్రాలు మెమోంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రః మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ కోటనాయక్ , పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్ , జిల్లా సైన్స్ అధికారి శ్రీనువాస్ , డివైఎస్‌వో సుదీర్ రెడ్డి , రెడ్‌క్రాస్ సొసైటి రాజేందర్ , తెలుగు అధ్యాపకుడు ఎజ్జు మల్లయ్య నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు అరవింద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్నెహ్రూ యువకేంద్రః ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ రాజేందర్‌గౌడ్ గారు, అనిల్‌కుమార్ గౌడ్ తదితరులతో పాటు జిల్లాలోని వివిధ పాఠశాలల, కళశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిస్తాం

- అసెంబ్లీలో మంత్రి అనగాని వెల్లడి
- కోర్టుల డైరెక్షన్ కూడా ఉంది



**టి మీడియా, మార్చి 12, వెలగపూడి :** త్వరలోనే అర్హత ఉన్నజర్నలిస్ట్ లందరికీ ఇళ్ల స్థలాలిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రస్తుతం జర్నలిస్టుల హౌసింగ్‌పై సీఎం చంద్రబాబు సీరియస్‌గా దృష్టి పెట్టారని తెలిపారు. ఈ విషయంపై కోర్టుల డైరెక్షన్ కూడా ఉందని గుర్తుచేశారు. అన్ని అంశాలు దృష్టిలో పెట్టుకుని న్యాయం చేస్తామని అన్నారు. జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సభ్యులు కొణతాల రామకృష్ణ, కాల్వ శ్రీనివాసులు సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ.. గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హడావుడి చేసిందని విమర్శించారు. ఒక జీఓ ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు.

**రెండు లక్షలకు పైగా భూ వివాదాలు ..**

రెవెన్యూ సమస్యలు, భూ కబ్జాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే అంశంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు కూడా అనగాని సమాధానం ఇస్తూ, ఏపీ ప్రాంతాల్లో భూముల సర్వే జరుగుతుందో వివరించారు. భూ హక్కులు ఉన్న యజమానికి న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగానే ఉన్నాయని తెలిపారు. 2లక్షలకు పైగా అర్జీలు భూ వివాదాలపైనే వచ్చాయని అన్నారు. సమగ్ర భూ సర్వే జరుగుతుందని తెలిపారు. గత వైసీపీప్రభుత్వం భూ సర్వేను అవినీతి మాయంగా మార్చిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం భూ సర్వే పేరుతో మంచి నిర్ణయం తీసుకుందని మంత్రి చెప్పారు.

**అయిల్ పామ్‌కు ప్రాధాన్యం**

అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో జరిగిన ఆయిల్ పామ్ సాగుపై చర్చలో మంత్రి మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ,. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లాభాలు కూడా వస్తాయని తెలిపారు. దీంతో పాటు డ్రిప్ ఇరిగేషన్‌పై కూడా దృష్టి పెట్టామని చెప్పారు.

**తలసేమియా వ్యాధిపై ప్రత్యేక దృష్టి**

తలసేమియా వ్యాధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి సత్య కుమార్ అన్నారు. తలసేమియా బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తున్నామని అన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆర్థికంగా అదుకోవాలని విశాఖపట్నం ఉత్తర బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కోరారు.. దీనికి స్పందించిన మంత్రి వారికి పెన్షన్ సౌకర్యం కల్పించడంపై దృష్టి పెడతామని తెలిపారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు తలసేమియాపై సమీక్ష నిర్వహిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీరు ధ్యేయం



**టీ మీడియా, మార్చి 12,మంథని :** ముత్తారం మండల లోని చివరి ఆయకట్టు వరకు నీటిని అందించడమే ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు లక్ష్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ మంథని ముత్తారం మండలానికి చెందిన కొంత మంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాగునీటి విషయంలో అవాకు చివాకులు మాట్లాడుతున్నారు. వారు పది సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం శ్రీపాద టు టిఎంసి ప్రాజెక్ట్ నీ కంప్లీట్ చేయలే అనే ఆలోచన లేకుండా పోయింది. 2008 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్ర అప్పటి ముఖ్యమంత్రి శ్రీ స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మాజీ స్పీకర్ శ్రీ దుద్దిల్ల శ్రీపాద రావు ఆలోచనల విధానం మేరకు తనయులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో పుట్ట మధుకర్ అధికారంలో ఉండి పాదయాత్రల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ శ్రీపాద 2టీ ఎమ్ సి ప్రాజెక్టు పనిని నత్తనడకన కొనసాగించారు.. ఈరోజు కలబోల్లి మాటలు మాట్లాడుతున్నారు.. ఉదాహరణకు ధర్యపూర్ గ్రామంలో ఓ రైతు ల్యాండ్ యాక్టివేషన్ పూర్తి కాలేదని కాలువను ఆపేశాడు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతు తోటి సంప్రదింపులు చేయకుండా అలాగే వదిలిపెట్టిన మీరు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆ రైతు తోటి మాట్లాడి ధర్యపూర్ గ్రామ చెరువులోకి నీరు వచ్చే విధంగా కృషి చేయడం జరిగింది.. అలాగే అడవి శ్రీరాంపూర్ గ్రామానికి కెనాల్ ద్వారా నీరును విడుదల చేయడం జరిగింది కేశనపల్లి నుండి ముత్తారం వరకు అందాయి మీరు వెళ్లి చూడండి. 2 టిఎంసి నుండి రైతులకు ఎన్ని రోజులు నీరు కావాలో అన్ని రోజులు నీరు అందించండి అని శ్రీ శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించి ఇప్పటికీ 20 రోజుల నుండి నీరు మోటార్ల ద్వారా ఇప్పించిన ఘనత శ్రీధర్ బాబు శ్రీను బాబు దక్కింది. ఇంకా రైతులకు ఎంత మేరకు నీరు అవసరమో పది రోజులైనా 12 రోజులైనా విడుదల చేయండి అని శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొప్పరి సంపత్,లక్కం ప్రభాకర్,కోల విజయ్,పీక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తౌటం సతీష్ ని అరెస్టు చేయాలి



**టీ మీడియా,మార్చి 12,గోదావరిఖని :** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పవిత్ర న్యాయవాద వృత్తిని తన చీకటి వ్యవహారాలకు ఉపయోగించుకుంటూ సామాన్య ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్న అడ్వకేటు తౌటం సతీష్ పై పోలీసులు తక్షణమే ఉక్కుపాదం మోపి,జైలుకు పంపాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. బుధ వారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో దళితులపై తౌటం సతీష్ చేస్తున్న అరాచకాలను నిరసిస్తూ, ప్లకార్డులు పట్టుకుని ర్యాలీగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సంధర్భంగా జనగామ తాజా మాజీ కార్పొరేటర్, దళితనాయకురాలు జనగామ కవిత సరోజని మాట్లాడుతూ... తౌటం సతీష్ అడ్వకేట్ ముసుగులో 'బార్' అసోసియేషన్ ప్రెసిడెంట్ అంటూ తాను ఏం చేసినా చెల్లుతుందంటూ నగరంలో భూకబ్జాలకు పాల్పడుతూ, సామాన్య ప్రజలను బ్లాక్ మెయిల్ చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. సమర్థించడాన్ని మానుకుని,తక్షణమే అతనిని గోదావరిఖని బార్ అసోసియేషన్ నుండి బహిష్కరించాలని పలువురు ఆందోళన కారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జనగామ కవిత సరోజిని, స్వప్న,రవికుమార్, శ్రీకాంత్,మణిమాల, సంతోషి,లావణ్య,రాజేష్, రామక్రిష్ణ,మల్లేష్ అధిక సంఖ్యలో నిరసనకారులు పాల్గొన్నారు.

## మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి



**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :** ఎమ్మార్పిఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగు తున్నాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూపు1,గ్రూపు2,గ్రూపు3 లతో పాటు అన్ని రకాల ఉద్యోగా పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పిఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అరోపించారు. ఎమందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా మండలంలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మచ్చ తిరుపతి మాదిగ ఎమ్మార్పిఎస్ వనపర్తి మండల అధ్యక్షులు అధ్యక్షతనలో జరిగే రిలే నిరాహార దీక్షలను గంధం కృష్ణయ్య మాదిగ విహెచ్పిఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు ప్రారంభించారు. అనంతరం ఈ దీక్షల పాల్గొన్న కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడురు. ఈ కార్యక్రమంలోవెంకటస్వామి ,వి గోవిందస్వామి,మిద్దె నాగన్న , చనగల రాములు, గంధం లక్ష్మయ్య ,పి శ్రీనివాసులు నాయుడు ,నాగశేషు ,శివాజీ ,ఎమ్మార్పిఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**టీ మీడియా, మార్చి 12 ,మంథని :** మంథని మండలంలోని సిద్ధపల్లి గ్రామంలో అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని నిల్వ చేసిన వ్యక్తి కేసు నమోదు చేసిన మంథని ఎస్ఐ వివరాల్లోకి వెళ్తే ఈరోజు అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని నిల్వ చేశారని అందిన సమాచారం మేరకు మంథని పోలీస్ మరియు సివిల్ సప్లయర్ ఇన్స్పెక్టర్ ప్యాకేజీ కింద సింగరేణి వారు స్వాధీనం చేసుకున్న సిద్ధపల్లి గ్రామంలో ఒక ఇంట్లో తనిఖీ చేయగాక అందులో 106 ప్లాస్టిక్ సంచులలో 54.40 క్వింటాల బియ్యం కలవు .ఇట్టి బియ్యం అక్రమంగా నిల్వచేసిన అతని వివరాలు తెలుసుకోనగ తన పేరు రియాజ్ సయ్యద్ వయస్సు: 38సంవత్సరాలు కులం: బి సి ముస్లిం సిద్ధపల్లి అని తెలిసినది అతని విచారించగా తను రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్ముతానని తెలిపినాడు. అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :** శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి జాతర సందర్భంగా ఎస్పిఎల్-14 ప్రీమియర్ లీగ్ లో టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఎఐపిసి హెల్త్ కేర్ నేషనల్ చైర్మన్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి జాతర సందర్భంగా ఆదిత్య రెడ్డి శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరంగాపురం మండల్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రంగనాథుని మొక్కుకున్నారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీరంగాపూర్ ప్రీమియర్ లీగ్ లో -14 ఈరోజు క్రీడాకారుల ఆహ్వానం మేరకు క్రికెట్ ప్రాంగణానికి విచ్చేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డికి ఘనంగా సన్మానించి క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులతో మానసిక భౌతిక నైపుణ్యం అభివృద్ధి జరుగుతుందని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావానికి తోడ్పడుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం టౌన్ అధ్యక్షుడు గోవింద్.వనపర్తి జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్ యస్ పురుషోత్తం యాదవ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన యాదవ్, ఎన్ఎస్యుఐ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గంగు మాధవరెడ్డి, శ్రీరంగాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, పెబ్బేరు నాయకులు మహేష్ కుమార్ రెడ్డి ,కృపాకర్ రెడ్డి, పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ నాయుడు, శ్రీరంగాపురం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్ , పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, ఖిల్లా గణపురం సోషల్ మీడియా కోఆర్డినేటర్ అజీమ్, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అజీమ్, ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మార్చి 12, మేడ్చల్:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీకి విచ్చేసిన బిఆర్ఎస్ అధినేత, శాసనసభ పక్ష నేత, కెసిఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.



## ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు

**టీ మీడియా, మార్చి 12, మేడ్చల్:** మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పిస్తా హౌస్ యాజమాన్యం నిర్వాహకులు పాల్గొన్నారు.



## హన్మంత్ రెడ్డిని కలిసిన అవార్డు గ్రహీత

**టీ మీడియా, మార్చి 12, మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ రంగా రెడ్డి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుధల అమర్ బాబుకి డాక్టరేట్ తోపాటు డా. బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించిన సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా దళిత సంఘం అధ్యక్షులు డాక్టర్ అవిజె. జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ జంగిర్ హుస్సేన్, అంజన్న, ఆనంద్ బాబు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ సర్పాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేల నిరసన

**టీ మీడియా మార్చి 12 ,భోపాల్:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో ప్రతపక్ష కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్లాస్టిక్ పాములను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేయడం ఆసక్తికరంగా మారింది. అధికార బీజేపీ ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలపై "పాములా" కూర్చొందని ఆరోపిస్తూ కాంగ్రెస్ సభ్యులు ఈ వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రతిపక్ష నేత ఉమాంగ్ సింఘర్ నేతృత్వంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ భవనంలోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు బుట్టలు, ప్లకార్డులలో ప్లాస్టిక్ పాములను ప్రదర్శించారు. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందంటూ బీజేపీ సర్కారుకి వ్యతరేకంగ నినాదాలు చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకీ పెరుగుతోందని సింఘర్ ఆవేదన వ్యక్తంచేశారు. పోలీసు, విద్య, నీటిపారుదల, ఆరోగ్యం వంటి ప్రభుత్వ శాఖలలో భారీగా ఖాళీలు ఉన్నా.. ఎందుకు నియామకాలు చేపట్టడంలేదని ప్రశ్నిచారు. బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను పాములా కాటువేస్తోందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం ఉద్యోగాలపై పాములా పగబట్టిందని ఆరోపించారు. అందుకే, నిరుద్యోగ సమస్యపై నిద్రావస్తలోని ప్రభుత్వాన్ని మేల్కొలిపేందుకు ఈ వినూత్న నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఒక్క విద్యా శాఖలోనే 70,000 కి పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.



## కరపత్రాలు ఆవిష్కరించిన తహశీల్దారు

**టీ మీడియా, మార్చి 12,వనపర్తి బ్యూరో :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి చెందిన లక్ష్మమ్మ స్థానికతహశీల్దారు తో మాట్లాడుతూ మన గోపాల్ పేట్ మండలంలో బాల్య వివాహాలు లేకుండా చూడాలని దానికోసం అన్ని గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యదర్శిలకు మిగతా వారితో సమన్వయం చేసుకొని వాటిని ముందస్తుగా గుర్తించినట్టయితే బాల్య వివాహాలను నివారించడానికి అవకాశం ఉంటుందని,అందులో భాగంగా ఎవరైనా బాల్య వివాహాలు చేయాలన్న చూస్తే 1098కి సమాచారం ఇవ్వాలని తెలపడం జరిగింది. ఒకవేళ వాళ్ళు బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా రక్తహీనత ఏర్పడడం ఆర్థికంగా వెనుకబడటం, గృహ హింసకు గురవడం, ఉన్నత స్థానాలు అధిరోహించడానికి బాల్య వివాహాలు అడ్డంకిగా మారుతాయి చిన్నతనంలో పెళ్లి చేయడం వల్ల శారీరకంగా మానసికంగా కృంగిబాటి ఏర్పడుతుంది ఆ తర్వాత దీనికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మార్వో చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తిలక్ కుమార్ రెడ్డి , డీసీపీయూ సోషల్ వర్కర్ సిబ్బంది పాల్గొన్నారు.




## స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

**టీ మీడియా,మార్చి 12,గోదావరిఖని :** స్వశక్తి మహిళలు స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ అన్నారు.మెప్మా ఆధ్వర్యంలో బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో రామగుండ పట్టణ సమాఖ్య ప్రతినిధులు,ఆర్ పి లతో నిర్వహించిన సమీక్ష సమావేశలో మాట్లాడుతూ... ప్రతి సమాఖ్యలో అర్హులందరూ స్త్రీనిధి రుణాలను పొందేలాఅన్ని సంఘాలకు ఇ కె వై సి లు ముందుగానే తయారు చేయాలన్నారు.అన్ని సంఘాల పొదుపు ఖాతాలు ముందుగానే ఆన్ లైన్ అప్ డేట్ చేయించాలని అన్నారు.ఈ సమావేశ లో డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ సతీష్ స్త్రీనిది రీజినల్ మేనేజర్ దుర్గ ప్రసాద్,టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక,కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.




## మార్కండేయ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

**టీ మీడియా మార్చి 12:ఎండపల్లి:** కొత్తపేట గ్రామంలో బుధవారం శ్రీ శివ భక్త మార్కొండయ్య దేవాలయంలో ఆలయ కమిటీ మెంబర్లుగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా గాజుల జనార్దన్,వైస్ చైర్మన్ బూట్ల రాజేందర్,దాసరి తిరుమల్ ,ప్రధాన కార్యదర్శి గుండేటి మదు, కోశాధికారి దాసరి సంతోష్ ,కార్యదర్శి నడిమెట్ల సత్తయ్య ,ప్రచార కార్యదర్శి గుండెటి విజయ్, లను ఎన్నుకున్నారు.



## ధన్యవాదాలు తెలిపిన వాల్మీకి సోదరులు

**టీ మీడియా ,మార్చి 12 ,నర్వ :** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో బోయ వాల్మీకి సోదరులను %ూ ౧% జాబితాలో చేర్చాలని బోయ వాల్మీకులు విద్యలో గానీ ఉద్యోగాల్లో గానీ ఆర్థికంగా కానీ చాల వెనకబడిన ఉన్నారు. బోయ వాల్మీకిలు పక్క రాష్ట్రాలైన కర్ణాటక మరియు ఇతర రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీలుగా గుర్తింపు పొందుతున్నారు. కానీ మన తెలుగు రాష్ట్రాలలో వారు ఇంకా వెనకబడిన జాబితలలోనే ఉన్నారు అందువల్ల వారికి చాలా అన్యాయం జరుగుతుంది.మా పార్లమెంట్ లోనే అత్యధికంగా బోయ వాల్మీకి సోదరులు ఉన్నారు వారిని %ూ% జాబితాలో చేర్చాలని వారిలి కోరిక మేరకు గత తెలంగాణ ప్రభుత్వం చెల్లప్ప కమిటీ వేశారు. ఆ కమిటీ చేసిన సిఫారసు మేరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరిగింది.కావున తెలుగు రాష్ట్ర లలో ఉండే బోయ వాల్మీకులను %ూ% జాబితాలో చేర్చాలని అరుణమ్మ అక్క గారు మాట్లాడిన విధానాన్ని కొనియాడారు. ఏళ్ల వేళలా బోయ వాల్మీకి సోదరులకు మేము మా బీజేపీ పార్టీ అండగా ఉంటుందని ప్రసంగించారు.ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా అధికారప్రతినిధి శ్రీ నర్సన్ గౌడ్ , నర్వ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ , చిన్న వెంకటన్న ,సతీష్ , నర్శిమ్మ కోట్ల వెంకటన్న ,నర్వ భూత్ అధ్యక్షులు బండి అయ్యలు, నర్శిమ్మ, కిష్టా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వాల్మీకి సోదరులు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెదమ్మ తల్లి జాతర పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 12, మేడ్చల్:** మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ మండల కేంద్రంలోని పెద్దమ్మ కాలనీలో ని శ్రీ పెదమ్మ తల్లి జాతర సందర్భంగా చామకూర మల్లారెడ్డిమాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు పాల్గొని పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయ అందరిపై ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల మూలాలకు వెళ్లి పరిష్కరిస్తున్నాం

**-సిఎం ప్రజావాణి సక్సెస్ రేటు 66 శాతం**

**-ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, మార్చి 12, వనపర్తి బ్యూరో :** ఎంసిఆర్ హెచ్ ఆర్ డి లో సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ది రోల్ అఫ్ ప్రజావాణి అండ్ ప్రజా పాలన ఇన్ తెలంగాణ అనే అంశంపై సింపోసియం.సమస్య మూలాలకు వెళ్లి ఆ సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని, సీఎం ప్రజావాణిలో ఇదే తరహా పద్ధతిని తాము అనుసరిస్తున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.బుధవారం ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి లో సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ది రోల్ అఫ్ ప్రజావాణి అండ్ ప్రజా పాలన ఇన్ తెలంగాణ అనే అంశంపై జరిగిన సింపోసియంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో సీఎం ప్రజావాణి అధికారులు, సిబ్బంది అంకిత భావంతో బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ప్రజావాణి ఇప్పటివరకు 110 వారాలు పూర్తి చేసుకుందని, ఇప్పటి వరకు 92,072 దరఖాస్తు వచ్చాయని, అందులో వివిధ సమస్యలపై 53,303 దరఖాస్తులు రాగా అందులో 35,001 దరఖాస్తులను పరిష్కరించినట్లు చిన్నారెడ్డి వివరించారు. దరఖాస్తులు సక్సెస్ రేటు 66% ఉందని ఆయన తెలిపారు. మిగతా 38,769 దరఖాస్తులు వివిధ పథకాల కోసం రావడంతో వాటిని




పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులకు పంపినట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.సీఎం ప్రజావాణి పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని ప్రజావాణి కి వెళితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజల్లో విశ్వాసం కలుగుతోందని ఇది కదా ప్రజాపాలన అని చిన్నారెడ్డి అన్నారు.దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇళ్ల కోసం, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం వస్తున్నాయని, ధరణి లోపాలపై కూడా చాలా దరఖాస్తులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో పకడ్బందీగా సిస్టం ఏర్పాటు చేశామని, శాఖల వారీగా డెస్క్ ఆఫీసర్స్, నోడల్ ఆఫీసర్స్, స్టేట్ నోడల్ ఆఫీసర్, ఆన్లైన్ ద్వారా ఆయా శాఖలకు దరఖాస్తులు పంపించి మానిటరింగ్ చేసే డెస్క్, ట్రాకింగ్ డెస్క్ వ్యవస్థ పనిచేస్తోందని చిన్నారెడ్డి వివరించారు.ధరఖాస్తులు తాము స్వీకరించడమే కాకుండా వాటిపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లేడుతున్నామని చిన్నారెడ్డి తెలిపారు.ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణిని ప్రతిస్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో క్షేత్ర స్థాయిలోనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనున్నట్లు దివ్య పేర్కొన్నారు. హైడ్రా కమీషనర్ వీ. రంగనాధ్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నాలాలను చెరబట్టిన వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగిస్తున్నామని, ప్రభుత్వ భూములు, ఆస్తులను కబ్జా చేస్తే సహించేది లేదని రంగనాధ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ లింగాల పాండురంగా రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# 14న పిఠాపురంలో జనసేన సభ

**- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల**




**టీ మీడియా మార్చి 12 ,అమరావతి:** మార్చి 14న జనసేన 12వ ఆవిర్భావ సభ నిర్వహించబోతున్నామని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేరు పెట్టినట్లు వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద నిర్వహించే జయకేతనం సభ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు జయకేతనం సభ పోస్టర్ను ఆవిష్కరించారు.జయకేతనం సభకు ఏపీ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, మహిళలు, పవన్ కల్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని నాదేండ్ల మనోహర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిర్వహించబోయే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ వెల్లడించారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వివరించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు.రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని, ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టామని నాదెండ్ల పేర్కొన్నారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని మనోహర్ వెల్లడించారు.భారతదేశ రాజకయీ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సీఎంపై అనుచిత వ్యాఖ్యలు

## ఇద్దరు మహిళ జర్నలిస్టుల అరెస్ట్

**- 14 రోజుల రిమాండ్**




**టి మీడియా, మార్చి 12, హైదరాబాద్ బ్యూరో ::** సోషల్ మీడియాలో సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వ ప్రసాద్ మీడియాకు వివరించారు. నిప్పు కోడి అనే ఎక్స్ హ్యాండిల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించామని విశ్వ ప్రసాద్ అన్నారు. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను నిప్పుకోడి అనే ఎక్స్ హ్యాండిల్లో ట్రోల్ చేశారు.దర్యాప్తులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఓ వ్యక్తిని ఉద్దేశ్యపూర్వకంగా ఇంటర్యూ చేస్తూ రేవంత్ రెడ్డిను అసభ్యకర వ్యాఖ్యలతో దూషించేలా చేశారని పోలీసులు గుర్తించారు. ఆ వీడియో గత నెలలో రికార్డు చేసినా అసెంబ్లీ సమావేశాలకు రెండు రోజుల ముందు టెలికాస్ట్ చేశారని విశ్వప్రసాద్? తెలిపారు. ఈ వీడియోను నిప్పు కోడి అనే ఎక్స్ హ్యాండిల్?లో వైరల్ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇన్సెంటివ్స్ తీసుకుని మరీ ట్రోల్ చేస్తున్నట్లు తెలిపారు. కైలాష్ ఫిర్యాదు ఆధారంగా సెక్షన్ 67 ఐటీ యాక్ట్, 111బిఎన్ఎస్, 61(2), 353(2),352 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

**14 రోజుల రిమాండ్**

కేసు దర్యాప్తు చేసి పల్స్ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్ను అరెస్ట్ చేశామని అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. మాదాపూర్లోని టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి 2 ల్యాప్ టాప్లు, 2 హార్డ్ డిస్కులు, లోగో, రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. రేవతిపై గతంలో ఎల్బీనగర్, బంజారాహిల్స్లో కేసులు ఉన్నాయని వివరించారు. అరెస్ట్ చేసిన ఇద్దరిని కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్? గూడ జైలుకు తరలించారు.

# ఎస్ఎల్బీసీలో నుంచి దుర్వాసన

## ఇంకా తెలియని ఎడుగురి జాడ



**టి మీడియా, మార్చి 12, నాగర్ కర్నూల్:** ఎస్-ఎల్బీసీ సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన మిగిలిన ఏడుగురి జాడ కోసం అన్వేషణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి 50 మీటర్ల వెలుపల మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో మట్టి,రాళ్లు, బురదను తవ్వి కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు పంపేందుకు అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను టన్నెల్లోకి పంపారు. మరో రెండు రోబోలను ఆపరేషన్స్లో వినియోగించనున్నారు. అనుమానిత ప్రాంతాలైన డీ-2 పరిధిని పెంచి చుట్టుపక్కల తవ్వకాలు జరిపినా మనుషుల జాడ కనిపించలేదు. డీ-2, డీ-1 మధ్య 12 మీటర్ల పొడవున్న ప్రాంతంలో అన్నిరకాల శిథిలాలు, శకలాలు తొలగిస్తే గల్లంతైనవారి జాడ దొరికే అవకాశం ఉందని భావిస్తున్నారు. దుర్వాసన సంకేతాలు అందుతున్నా ఎక్కడ నుంచి వస్తుందో తెలియక నిరంతర శోధన సాగుతోంది.

**రోబోలను సిద్ధం చేశాం**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగమార్గంలో చిక్కుకుపోయిన ఏడుగురి జాడ కనిపెట్టేందుకు సహాయక చర్యలు వేగవంతమయ్యాయి. ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి 50 మీటర్ల వెలుపలికి సహాయ చర్యలు చేపట్టేందుకు రోబోలని వినియోగిస్తున్నారు. ఈ మేరకి ఆలిండియా రోబోటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోని లోపలికి పంపారు. మనుషుల ద్వారా సహాయక చర్యలు చేపట్టలేని ప్రాంతాలకు ఆ రోబోలు వెళ్లనున్నాయి. మట్టి, బురద, రాళ్లను తవ్వి వాక్యూమ్సక్కర్ ద్వారా సేకరించిన శిథిలాలను కన్వేయర్ బెల్టుమీదకు చేర్చనున్నాయి.స్వయం నియంత్రిత వ్యవస్థతో పనిచేసే ఆ రోబోలని సుమారు 2 కిలోమీటర్ల దూరం నుంచి రిమోట్తో ఆపరేట్ చేయవచ్చు. గురుప్రీత్ సింగ్ మృతదేహం చుట్టూ ఏడు ఉక్కు పొరలు ఉండగా బయటకు తీసేందుకు 12 గంటల సమయం పట్టింది. టన్నల్ పరిస్థితికి అనుగుణంగా రోబోలను సిద్ధం చేశామంటున్న ఆలిండియా రోబోటిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ కిషన్ ఎదురయ్యే సవాళ్లను బట్టి ఎప్పటికప్పుడు వాటి సామర్థ్యాలను పెంపొందిస్తామని చెబుతున్నారు.

**ఏడుగురి జాడ తెలుస్తోంది**

మృతదేహాలు ఉన్నట్లుగా భావిస్తున్న అనుమానిత ప్రాంతం డీ-2లో తవ్వకాలు సాగుతున్నాయి. క్యాడవర్ డాగ్స్ సూచించిన మరికొన్ని చోట్ల తవ్వకాలు మొదలు పెట్టినా ఫలితం లేదని అధికార వర్గాలు తెలిపాయి. రెండు అనుమానిత ప్రాంతాలైన డీ-2, డీ-1కి మధ్యలో 12 మీటర్ల మేర ఉన్న మట్టి, శకలాలను పూర్తిగా తొలగిస్తే మిగిలిన ఏడుగురి జాడ తెలుస్తోందని భావిస్తున్నారు. అక్కడ పైకప్పు కుప్పకూలే ప్రమాదం ఉన్నందున ప్రత్యేకంగా తెప్పించిన టైగర్ టింబర్?తో రెండు చోట్ల కాగ్స్?ని ఏర్పాటు చేశారు.



## నాటుసారా పట్టుకున్న ఎస్సై

**టీ మీడియా మార్చి 12 ,మంథని:** మంథని మండలం గోపాల్పూర్ అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారీ మరియు రవాణా జరుగుతుందని విశ్వసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలు మరియు రూట్ వాచ్ నిర్వహించి ధర్మారం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు పిడుగు చిన్న ఓదలు మరియు పిడుగు వినయ్ గోపాల్పూర్ గ్రామం నుండి ధర్మారం వెళు ళ్ళ మార్గంలో ద్విచక్ర వాహనంపై సుమారు 20 లీటర్ల నాటు సారాయి రవాణా చేస్తుండగా పట్టుకోవడం జరిగింది. అట్టి ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడమైనది. మరియు రవాణా కు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయడమైనది ఇట్టి తనిఖీలలో సాయికుమార్ ఎస్సై, సిబ్బంది శ్యామ్ రాజ్ కుమార్ రవి పాల్గొన్నారు.



## నాడు భక్తుల ఆకలి తీర్చిన సత్రం

**- నేడు శిథిలావస్థకు**

**టి మీడియా, మార్చి 12, అమరావతి :** ప్రముఖ పుణ్యక్షేత్రం అమరావతి వారసత్వ కట్టడాలకు ప్రసిద్ధి. అలాంటి వారసత్వాన్ని ప్రతిబింబించే కట్టడాలు, పురాతన నిర్మాణాలు, సమాజానికి మేలు చేసే సంప్రదాయాల్ని భావితరాలకు చేరువ చేయాలని కేంద్ర ప్రభుత్వం గతంలోనే సంకల్పించింది. వీటి కోసం నిధులు సైతం అందిస్తోంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిధుల్ని దుర్వినియోగం చేయడం తప్పితే అమరావతి ఘన చరిత్రను కాపాడేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఎంతో మంచి ఆశయంతో ఏర్పాటు చేసిన సదావర్తి సత్రానికి చెందిన తమిళనాడు భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపలేదు. దీంతో యాత్రికులు, భక్తులకు ఆశ్రయమిచ్చి ఆకలి తీర్చిన వందేళ్లనాటి సదావర్తి సత్రం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది.నిర్లక్ష్యంతో దీనావస్థకు: సదా అంటే నిత్యం, వర్తి అంటే భోజనం. భక్తులు ఎంత మంది ఏ సమయంలో వచ్చినా వారికి లేదనకుండా భోజనాన్ని కల్పించే సత్రమే ఈ సదావర్తి సత్రం. అమరావతిలోని అమరేశ్వరాలయం సమీపంలో 0.73 ఎకరాల్లో ఉన్న ఈ సదావర్తి సత్రం కొన్నేళ్ల వరకు కూడా ఎంతోమంది భక్తులు, సందర్శకులు, వేద విద్యార్థులకు వసతి కల్పించి, కడుపు నింపింది. అలాంటి ఆశ్రమం నేడు దేవాదాయశాఖ నిర్లక్ష్యంతో నిర్వహణ భారంగా మారి దీనావస్థకు చేరింది.అమరావతికి వచ్చే వారికి నిత్యం అన్నదానం చేయాలనే లక్ష్యంతో రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు వంశస్థురాలు వాసిరెడ్డి మహాలక్ష్మమ్మ 1885లో సదావర్తి సత్రం నిర్వహణకు తమిళనాడు, పల్నాడు ప్రాంతాల్లో భూములు ఇచ్చారు. తమిళనాడులో 471 ఎకరాలు, పల్నాడు జిల్లా కోగంటివారిపాలెంలో 79.73 ఎకరాలు భూముల్లో వచ్చే ఫలసాయంతో ధర్మసత్రానికి వచ్చేవారికి ఉచిత వసతి, వంట సామగ్రి సమకూర్చేవారు. కాలక్రమంలో తమిళనాడులో భూములు అన్యాక్రాంతమై వివాదాస్పదమైంది. కేవలం పల్నాడు జిల్లాలోని భూముల నుంచి ఏటా 9 లక్షలు మాత్రమే కౌలురూపంలో వస్తోంది.ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఇద్దరు ఉద్యోగులు, ఒప్పంద కార్మికుడికి నెలకు లక్షా 20వేలు చెల్లిస్తున్నారు. ఆదాయం సరిపోకపోవడంతో అమరేశ్వరాలయానికి అనుబంధంగా చూపి వేతనాలు ఇస్తున్నారు. 2016లో కృష్ణా పుష్కరాలకు సత్రంలో పెంకులతో 10 గదులు నిర్మించారు. నిర్వహణ లేక వాటిని పాడుపెట్టేశారు. చివరికి కర్మలకు వాడుకునే దుస్థితికి సత్రాన్ని దిగజార్చారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమిళనాడు రాష్ట్రం నుంచి 1953 లో ఆంధ్ర విడిపోయిన తరువాత సదావర్తి సత్రానికి చెందిన తాళంబూరు భూములపై ఎవరూ దృష్టి సారించలేదు. 1969లో సదరు సత్రం దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చినప్పటికీ ఆ శాఖ కూడా విస్మరించింది. దీంతో తాళంబూరు భూముల్లో కొన్నింటికి తమిళనాడు ప్రభుత్వం పట్టాలను మంజూరు చేయగా మరికొన్ని ఆక్రమణలకు గురయ్యాయి. రాష్ట్ర దేవాదాయశాఖ మేల్కొనే నాటికి తాళంబూరులో 83.11 ఎకరాలు మాత్రమే సదావర్తి సత్రం పరిధిలో ఉన్నట్లు గుర్తించారు. మిగిలి ఉన్న భూములను ఆధీనంలోకి తీసుకుని వాటిని బహిరంగ వేలంలో విక్రయిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను 2016 తమిళనాడు ప్రభుత్వం ఆమోదించింది.2016 మార్చి 28న 83.11 ఎకరాలకు బహిరంగ వేలం వేయగా రూ. 22.44 కోట్ల ఆదాయం లభించింది. భూముల విలువకు, వచ్చిన ఆదాయానికి పొంతన లేదని వేలంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని విమర్శలు రావడం, కొంతమంది కోర్టును ఆశ్రయించడంతో మరోమారు వేలం వేయగా రూ. 60.30 కోట్ల రూపాయల ధర పలికాయి. అయితే సత్రం భూముల వ్యవహారంపై విచారణ జరపాలని 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం విజిలెన్స్, ఎన్ఫోర్సుమెంట్ అధికారులకు ఉత్తర్వులిచ్చింది. విచారణలో ఎలాంటి అవకతవకలు జరగలేదని నిర్ధారణ ఐనప్పటికీ సత్రం నిర్వహణను వైఎస్సార్సీపీ పట్టించుకోలేదు.' -హనుమంతరావు, మాజీ పాలకమండలి సభ్యుడుకూటమి ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, పర్యాటకులు, భక్తుల రద్దీకి అనుగుణంగా సదావర్తి సత్రంలో మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. దీని వల్ల సత్రానికి ఆదాయం సమకూరడమే కాకుండా అన్నదాన కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించవచ్చని అభిప్రాయపడుతున్నారు.